సాక్షి చిత్తూరు

బుధవారం । 6 । సెప్టెంబర్ । 2023



నకిలీ వజ్రాల ముఠా పట్టివేత

నకిలీ వజ్రాలను అంటగట్టి డబ్బు తస్కరించే ఓ ముఠాను పలమనేరు పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. - 8లో



డీఆర్‌ఓ రాజశేఖర్ బదిలీ

చిత్తూరు జిల్లా డీఆర్‌ఓ రాజశేఖర్‌ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. ఈయన స్థానంలో పద్మావతిని నియమించారు. - 8లో

	గరిష్ఠం	కనిష్ఠం
చిత్తూరు	34	25
తిరుపతి	34	26
తిరుమల	29	21
గూడూరు	35	27
నగరి	34	26

న్యూస్‌రీల్

గణనాథుని రథానికి మరమ్మతులు



స్వామివారి రథానికి మరమ్మతులు చేస్తున్న ఆలయ సిబ్బంది

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో స్వామివారి ఊరేగింపునకు వినియోగించే రథానికి మంగళవారం ఆలయ అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఈ నెల 18 చవితి రోజు నుంచి 21 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. అందులో భాగంగా స్వామివారి రథం ఈ నెల 25న పురవీధుల్లో ఊరేగనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఆలయ సిబ్బంది స్వామివారి రథానికి ఉన్న రేకులు తొలగించి మరమ్మతులు చేసి సిద్ధం చేశారు.

8న బ్రహ్మోత్సవాలపై సమావేశం

కాణిపాకం(యాదమరి): జిల్లాస్థాయిలోని అన్నిశాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ ఈ నెల 8న శుక్రవారం సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న చవితిరోజు నుంచి 21 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలపై జిల్లాస్థాయిలోని అన్ని శాఖల అధికారులతో ఆలయ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3 గంటలకు సమీక్ష ఉంటుందన్నారు. సమావేశంలో అధికారులంతా హాజరు కావాలని కోరారు.

టెర్రకోట హస్తకళపై లఘుచిత్రం



కళాకారులకు సూచనలు ఇస్తున్న యూనిట్ సభ్యులు

పలమనేరు: పట్టణ సమీపంలోని టెర్రకోట కాలనీలో టెర్రకోట హస్త కళాకారుల జీవితం, వారు ఎలా అభివృద్ధి చెందారనే అంశాలపై డీఆర్‌డీఏ ద్వారా షార్ట్ ఫిలిం తీస్తోంది. అందుకు సంబంధించిన షూటింగ్ మంగళవారం ఇక్కడ జరిగింది. ఇటీవలే హస్తకళాకారులకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఆహ్వానం అంది, పంద్రాగస్టు వేడుకల్లో వారికి సన్మానం చేసిన విషయం తెలిసిందే. అలాగే భారత నూతన పార్లమెంటు భవనంలో ఇక్కడి టెర్రకోట కళాఖండాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో టెర్రకోట కళాకారులపై లఘు చిత్రాన్ని షూట్ చేస్తున్నట్లు యూనిట్ సభ్యులు తెలిపారు.

నేటి నుంచి ఐఐటీలో అంతర్జాతీయ సదస్సు

ఏర్పేడు: మండలంలోని ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు ప్రాసెసింగ్, ఫ్యాబ్రికేషన్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్‌పై 29వ అంతర్జాతీయ సదస్సు జరుగుతుందని ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు దేశవ్యాప్తంగా పలు సంస్థల నుంచి 400 మంది ప్రముఖ శాస్త్రవేత్తలు, అధ్యాపకులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. నేషనల్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు సదస్సు జరుగుతుందన్నారు.

8న జాబ్ మేళా

గూడూరురూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 8వ తేది ఉదయం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎస్.శ్యామ్‌మోహన్, కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీరాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఈ మేళాలో పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన యువతీ యువకులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. గ్రీన్ టెక్ ఇండస్ట్రీ లక్ష ట్రైనీ ఆపరేటర్లు, జస్ట్ డయల్‌లో ఎగ్జిక్యూటివ్‌లు, హీరో మోటో కార్ప్‌లో అసెంబ్లింగ్ లైన్ ఆపరేటర్లు, ఏజీటీఆర్‌ఎస్‌లో సీనియర్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ల కోసం మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు http://bit.ly43biyya లింక్‌ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం 8143576866, 8919925219 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సమాజ నిర్దేశకులు గురువులు

"విజ్ఞానానికి మారుపేరు గురువు.. సమాజ మార్గ నిర్దేశకుడూ గురువే.. అందుకే మనం గురుబ్రహ్మ.. గురువిష్ణు.. గురుదేవో మహేశ్వరః గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః అని స్తుతిస్తాం.. విద్య, సమాజ, దేశాభివృద్ధి కోసం సేవలు అందించే వారిని తయారు చేయగల సత్తా ఒక్క గురువుకే ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.. తమ కంటే ఎత్తుకు ఎదగాలని కోరుకునేది తల్లిదండ్రులు, ఆ తరువాత గురువులే.. సమసమాజ స్థాపనలో విద్యార్థులను కంకణబద్ధులను చేసేదీ గురువే" అని పలువురు అతిథులు ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రసంగించారు. చిత్తూరు జెడ్పీ హాల్‌లో జరిగిన ఈ వేడుకల్లో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ రెడ్డెప్ప, ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు, ఇతర అధికారులు

- చిత్తూరు జెడ్పీ సమావేశ మందిరంలో ఘనంగా టీచర్స్ డే
- ఉత్తమ సేవలందించిన టీచర్లకు సన్మానం, అవార్డుల అందజేత
- వేడుకల్లో పాల్గొన్న చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, మేయర్ అముద, ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప అన్నారు. జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్ష శాఖల ఆధ్వర్యంలో మంగళవారం జెడ్పీ సమావేశ మందిరంలో ఘనంగా గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మొదట మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.

ఇప్పటికీ మా టీచర్లతో మాట్లాడతా..

ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విలువలతో, అంకితభావంతో ఉపాధ్యాయవృత్తిని నిర్వహిస్తున్న వారిని సమాజం మహానుభావులుగా కొనియాడుతుందని తెలిపారు. తనకు పాఠాలు బోధించిన టీచర్ల వల్లే ఐఏఎస్‌గా ఎదిగానని, ఇప్పటికీ తాను తనకు విద్య నేర్పిన గురువులతో మాట్లాడుతుంటానని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం వినూత్నమైన ప్రణాళికలను అమలు చేసి సర్కారు పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతోందన్నారు. టీచర్లు నైపుణ్యాలను పెంపొందించుకుని విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందజేయాలన్నారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, ఏపీజే అబ్దుల్ కలాం లాంటి వారిని నేటి ఉపాధ్యాయులంతా స్మరించుకుంటూ ఉన్నత విలువలు కలిగిన గురువులుగా ఎదగాలన్నారు.

చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప మాట్లాడుతూ విజ్ఞానానికి మారుపేరు గురువు అని అన్నారు. మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణ గురువుగా విద్యాభివృద్ధికి చేసిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. గురువులు విద్యాబోధనతో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతారనే నమ్మకంతోనే తల్లిదండ్రులు వారి పిల్లలను బడికి పంపుతారని చెప్పారు. సమసమాజ స్థాపనకు టీచర్లు కంకణబద్ధులు కావాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

నగర మేయర్ అముద, జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో ప్రతిష్టాత్మకమైన మార్పులు తీసుకువచ్చినట్లు చెప్పారు. నాడు నేడు ద్వారా స్కూళ్లను అభివృద్ధి చేసిందన్నారు. డీఈఓ విజయేంద్రరావు మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు టీచర్లు బాటలు వేయాలని సూచించారు. సమగ్రశిక్ష ఏపీసీ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మంచి తత్వవేత్త అని చెప్పారు. గత సంవత్సరం ఉమ్మడి జిల్లాలో రూ.220 కోట్లతో మొదటి దశ నాడు-నేడు కార్యక్రమం పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న 31 మండలాల్లో నాడు-నేడు రెండోదశలో రూ.450 కోట్లతో పనులు మొదలు పెట్టి హెడ్ మాస్టర్లకు బాధ్యత అప్పజెప్పామన్నారు. జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి పద్యం పాడి గురువుల గొప్పదనాన్ని వివరించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రజాప్రతినిధులు, ఇన్‌చార్జ్ కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంసాపత్రాలను అందజేసి దుశ్శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ భారతి, డీవైఈఓ చంద్రశేఖర్, సమగ్రశిక్ష శాఖ సెక్టోరల్ అధికారులు అజయ్‌కుమార్‌రెడ్డి, సుజాత, ఉదయలక్ష్మి, డీఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫలించిన మంత్రి పెద్దిరెడ్డి కృషి



పుంగనూరు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల

- పుంగనూరు ప్రభుత్వాస్పత్రిని ఏరియా ఆస్పత్రిగా మారుస్తూ ఉత్తర్వులు
- రూ.33.62 కోట్లు విడుదల
- మంత్రి పెద్దిరెడ్డికి, ఎంపీ మిథున్ రెడ్డికి పుంగనూరు ప్రజల కృతజ్ఞతలు

పుంగనూరు: పుంగనూరు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలను 100 పడకల ఆస్పత్రిగా మార్పు చేస్తూ మంగళవారం ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఉన్న 50 పడకల ఆస్పత్రిని ఏరియా ఆస్పత్రిగా మార్పు చేయాలని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పట్టుబట్టారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధించారు. కాగా పలమనేరు, మదనపల్లె ఏరియా ఆస్పత్రులుగా ఉన్న నేపథ్యంలో పుంగనూరును ఏరియా ఆస్పత్రిగా మార్చడం కష్టతరమైంది. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుంగనూరు ప్రజలకు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఆస్పత్రిని ఏరియా ఆస్పత్రిగా మార్పు చేయాలని కోరిన మంత్రి పెద్దిరెడ్డి ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు. దీనిపై ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. అలాగే ఆస్పత్రి అభివృద్ధికి రూ.33.62 కోట్లు నిధులను విడుదల చేశారు. వీటితో పాటు ఆస్పత్రికి అవసరమైన డాక్టర్లు, నర్సులు, సిబ్బంది మొత్తం 54 అదనపు పోస్టులు మంజూరు చేశారు. త్వరలోనే పుంగనూరు ఆస్పత్రి ఏరియా ఆస్పత్రిగా ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఈ విషయమై ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ శరణ్ మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రిగా మార్పు చేయించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ వెంకట మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జీతాల నుంచి రికవరీ చేయండి

- ఉమ్మడి జిల్లాలో 78 మంది ట్రాన్స్‌కో ఏఈలకు ఈ నెల చివరి వరకు అవకాశం
- మొత్తం రూ.51 కోట్లు విలువైన 10,900 వర్క్‌ఆర్డర్లు పెండింగ్
- అక్టోబర్ నుంచి జీతాలు కట్ చేయాలని ఉత్తర్వులు
- వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయాల్సిందే అంటున్న ఉన్నతాధికారులు



సబ్‌స్టేషన్

చిత్తూరు కార్పొరేషన్: ఉమ్మడి జిల్లా ట్రాన్స్‌కో పరిధిలో వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయని ఏఈల జీతాల నుంచి ఆ మొత్తం రికవరీ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లాలో 2022 ఏప్రిల్ నుంచి 2023 ఆగస్టు వరకు 78 మంది ఏఈల పరంగా రూ.51 కోట్లు విలువైన 10,900 వర్క్‌ఆర్డర్లు క్లోజ్ చేయాల్సి ఉంది. అయితే అవి పెండింగులోనే ఉండడంతో మే నుంచి వారికి జీతాలు చెల్లించకుండా ఆ మొత్తం రికవరీ చేయాలని, అవసరమైతే మిగిలిన అధికారుల జీతాల నుంచి కూడా రికవరీ చేయాలని అనుకున్నా, కొన్ని కారణాల దృష్ట్యా వాటిని అమలు చేయలేదు. కొత్తగా జీతాల కటింగ్‌ను అక్టోబరు నుంచి అమలు చేయాలని ఈఈలకు ఆదేశాలు అందాయి.

పనులు పూర్తి చేయాలి..

ట్రాన్స్‌కో పరిధిలో ఎటువంటి పని చేయాలన్నా అందుకు అవసరమైన విద్యుత్ పరికరాలను తెలుపుతూ మొదట అంచనా ఆర్డర్‌ను తయారు చేస్తున్నారు. వాటిని డీఈ, ఈఈలు ఆమోదించాక జిల్లాస్టోర్స్ నుంచి పరికరాలను వర్క్‌ఆర్డర్లు పెట్టి డ్రా చేసుకుంటారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ స్తంభాలు నాటడం, సర్వీసు విడుదల, లైన్‌లాగడం, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు తదితర పనులు చేస్తున్నారు. పని అయ్యాక అందుకు వాడిన మెటీరియల్స్, మిగిలినవి లెక్క చూపుతూ వర్క్‌ఆర్డర్‌ను క్లోజ్ చేయాల్సి ఉంది. కొన్ని ప్రాంతాల్లో మెటీరియల్స్ డ్రా చేశాక వినియోగదారుడి పరంగా భూసమస్య, కోర్టు కేసులు తదితర అంశాల వల్ల ఆ మెటీరియల్‌ను మరో పనికి వాడుకున్నారు. జిల్లాలో మొత్తం దాదాపు 90 మంది వరకు ఏఈలు ఉండగా అందులో 2022 ఏప్రిల్ నుంచి 2023 ఆగస్టు వరకు 78 మంది ఏఈల పరంగా రూ.51 కోట్లు విలువైన 10,900 వర్క్‌ఆర్డర్లు క్లోజ్ చేయాల్సి ఉంది.

లెక్క తెలుసుకోవడానికే..

ట్రాన్స్‌కో పరిధిలో క్షేత్రస్థాయిలో పనులు చేయాలంటే ఆ శాఖకు సంబంధించి జిల్లాస్టోర్స్‌లో మెటీరియల్స్ కోసం వర్క్‌ఆర్డర్లు పెట్టి డ్రా చేసుకోవాలి. అలా చేసుకున్న వాటిని వినియోగించాక, ఆ వివరాలు చూపుతూ వర్క్‌ఆర్డర్‌ను క్లోజ్ చేయాలి. ఇలా పనులు పూర్తయితే జిల్లాలో ఎన్ని పనులు చేశామనే లెక్క తెలుస్తుంది. అందువల్ల ఎంత ఖర్చు పెట్టామనే వివరాల నమోదు కోసం వీటిని క్లోజ్ చేయాలని ఉన్నతాధికారులు చెబుతున్నారు. పలు కారణాలతో ఏఈలు ఈ పనులను పూర్తి చేయలేదు. ఇందులో 10 మంది పదోన్నతి, బదిలీల్లో భాగంగా విజయవాడ, తిరుపతి, అనంతపురం, వైఎస్సార్ కడప జిల్లాలోని ఇతర డివిజన్లకు బదిలీ అయ్యారు. అధికారులు బదిలీ అయినా, పదోన్నతి వచ్చినా పెండింగ్‌లో ఉన్న వర్క్‌ఆర్డర్లను క్లోజ్ చేయాల్సి ఉంది.

రిలీవ్ చేయండి..

వర్క్‌ఆర్డర్ క్లోజ్ చేయకుండా బదిలీ, పదోన్నతిపై వెళ్లిన అధికారులను అక్కడి నుంచి రిలీవ్ చేయాలని ఆదేశాలు వెలువడ్డాయి. గతంలో ఒక సెక్షన్‌లో పని చేసి బదిలీపై మరో సెక్షన్‌కు వెళ్లిన వారు పెండింగ్ వర్క్ ఆర్డర్‌ను పూర్తి చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

విద్యారంగానికి సీఎం జగన్ పెద్దపీట



మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి

పూతలపట్టు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేశారని కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా కష్టపడి పనిచేసి భావిభారత పౌరులను తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఎంఈఓ కృష్ణారెడ్డి మండలంలోని 125 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గిరిప్రసాద్, ఎంపీడీఓ గౌరి, ఎంఈఓ-2 కోటీశ్వరయ్య, హెచ్‌ఎంలు చంద్రశేఖర్, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, రాజారత్నంరెడ్డి, జెడ్పీటీసీ దేవిక, కో-ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వలి, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి సాధనే లక్ష్యం

- పీఎం విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన కల్పించండి
- జీఈఆర్ సర్వే వేగవంతంగా పూర్తి చేయండి
- సమీక్షలో ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఆయా శాఖల జిల్లా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో వరుసగా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆ లక్ష్యాల సాధనకు నివేదికలను సిద్ధం చేయాలని తెలిపారు. విద్యాశాఖ పరిధిలో బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఐదేళ్ల నుంచి 18 ఏళ్ల బాలబాలికల వివరాలను చైల్డ్ ఇన్ఫో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.

పీఎం విశ్వకర్మయోజన పథకంపై అవగాహన..

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ యోజన పథకంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. పరిశ్రమల, పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో వివిధ వృత్తులు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు వారు తమ వృత్తులను అభివృద్ధి చేసుకునేందుకు బ్యాంకు రుణాలు ఇప్పిస్తుందన్నారు. వడ్రంగి, పడవలు, కుమ్మరి, పనిముట్లు, తాళాలు బాగు చేసేవారు, శిల్పులు, వెండి బంగారం పనిచేసే వారు, కమ్మరి, చెప్పులు కుట్టే వారు, తాపీమేస్త్రీలు, దుస్తులు, బొమ్మలు తయారు చేసేవారు, బార్బర్, పువ్వు ల దండలు, చేపల వలలు తయారు చేసేవారు, టైలర్లు, చాకలి ఈ పథకానికి అర్హులన్నారు. 18 ఏళ్ల పైబడి పూర్వీకుల నుంచి కుటుంబ వృత్తిగా హస్తకారులు విశ్వకర్మ యోజన పథకానికి నమోదు చేసుకోవచ్చన్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులు ఉన్న కుటుంబాలకు ఈ పథకం వర్తించదని చెప్పారు. శిక్షణాకాలంలో రూ.500 ఇన్సెంటివ్, 15 రోజుల శిక్షణ ఉంటుందని వీటితో పాటు రూ.15 వేల విలువ చేసే పనిముట్లు ఇస్తారన్నారు. కస్టమర్ సర్వీస్ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ పరిధిలో కూడా శిక్షణ ఇప్పిస్తామన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ రాజశేఖర్, జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డీఈఓ విజయేంద్రరావు, సమగ్రశిక్ష శాఖ ఏపీసీ వెంకటరమణారెడ్డి, ఎల్‌డీఎం హరీష్ పాల్గొన్నారు.

అస్యహించుకునేలా చంద్రబాబు చేష్టలు

– ఎంపీ రెడ్డెప్ప



మాట్లాడుతున్న ఎంపీ రెడ్డెప్ప

చిత్తూరు కలెక్టరేట్ : చంద్రబాబు నాయుడి వికృత చేష్టలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన జిల్లా పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన పాదయాత్రను ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. పుంగనూరు, అంగళ్లులో చంద్రబాబు నాయుడు బీభత్సం సృష్టించి ఆయన చేసిన తప్పులను వైఎస్సార్‌సీపీ నేతలపై నెట్టేందుకు ప్రణాళిక చేసుకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. గతంలో శేషాచలం అడవుల్లో సుమారు 30 మంది తమిళనాడుకు చెందిన వారిని కాల్చి చంపినప్పుడు టీడీపీ నాయకులు ఎందుకు నోరు తెరవలేదని ప్రశ్నించారు. విచక్షణారహితంగా పోలీసులపై దాడికి పాల్పడ్డారని, పోలీసులు మంచివారు గనుక లాఠీచార్జ్ కూడా చేయకుండా, వారి ఉదారతను గుర్తుంచుకోవాలని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నట్లు తెలిపారు. టీడీపీ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మరని ఎంపీ వెల్లడించారు.

ట్రాన్స్‌కోలో పదోన్నతులు

చిత్తూరు కార్పొరేషన్: ఉమ్మడి జిల్లా ట్రాన్స్‌కో పరిధిలో పలువురు అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ ట్రాన్స్‌కో సీఎండీ సంతోషరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పుంగనూరు ఈఈగా ఉన్న విజయన్‌కు ఎస్ఈగా, చిత్తూరు ఎస్పీఎం విభాగం డీఈగా శ్రీనివాసమూర్తికి ఈఈగా, తిరుపతి ఎస్ఈ కార్యాలయ వాణిజ్య విభాగం డీఈ శ్రీనివాసులుకు ఈఈగా, తిరుపతి హెచ్‌టీ మీటర్స్ డీఈ విజయభాస్కర్‌కు ఈఈగా పదోన్నతి ఇచ్చారు. కానీ వీరికి ప్లేస్ ఆఫ్ పోస్టింగ్స్ ఇంకా ఇవ్వలేదు. అవి ఇచ్చాక రిలీవ్ కానున్నారు.

తిరుపతి వెంకన్న సాక్షిగా
ఎవిస్ హాస్పిటల్స్ వైద్య సేవల విస్తరణ
డాక్టర్ పీ. విజయ్ కుమార్
కరోనా భయం లేని విధంగా వైద్య సేవలు అందించెదరు.
MBBS, DNB, FMAS, DMAS, FALS, FAIS.
Varicose veins specialist & Minimal Invasive Surgeon
తేది: 07-09-2023 గురువారం, తిరుపతిలో
మ.12.00 గం.ల నుండి సా. 4 గం. ల వరకు
అంకుర హాస్పిటల్
నెం. 19-3-14/యస్, వార్డు నెం. 19, బ్లాక్ నెం.3, పి & టి. కాలనీ, రేణిగుంట రోడ్డు, తిరుపతి.
అపాయింట్‌మెంట్ కోసం
9989527715

అపోలో హాస్పిటల్స్ చెన్నై
Apollo HOSPITALS
డా॥ టి.కె. ఆనంద్ M.D., D.M.
సీనియర్ కన్సల్టెంట్ - మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్
09-09-2023, శనివారం
ఉ॥ 09:30 గం॥ల నుండి మ॥ 01:00 గం॥ల వరకు
డా॥ K.N. రెడ్డి
M.D.,D.M., FCCP, FICC, చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్
అపోలో క్లినిక్
నెం: 17-111, చిత్తూరు - 517 001.
9177511066
9177911066 / 9100681066

మలేరియాపై అవగాహన కల్పించండి

● జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు

పూతలపట్టు: మలేరియాపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఆశా డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల వద్ద ఎక్కువ కాలం నిల్వ ఉండే నీళ్లను తొలగించాలని ఆశావర్కర్లకు సూచించారు. ఆ నీళ్లలో దోమలు గుడ్లు పెడంతో లార్వాలుగా మారి మరిన్ని దోమలు పెరుగుతాయన్నారు. తద్వారా ప్రజలకు డెంగీ, మలేరియా వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. గర్భిణులకు తప్పనిసరిగా ప్రాథమిక కేంద్రంలోనే కాన్పులు చేయాలని సూచించారు. అనంతరం ఆయన పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ శాతాన్ని పరీక్షించాలని సూచించారు.



మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు

ఎనీమియా గురించి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎంఓ హర్షవర్ధన్, వైద్యాధికారులు ప్రియాంక, ప్రవీణ, హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి, ఎంఎల్‌హెచ్‌పీ సురేష్, దయాకర్, నిహారిక, ఏఎన్‌ఎం దీన, అంజలి, విష్ణు, సుస్మిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డీఆర్‌ఓగా పెంచలకిషోర్

- చిత్తూరు డీఆర్‌ఓగా పద్మావతి
- రాజశేఖర్ బదిలీ
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

చిత్తూరు కలెక్టరేట్ : ఏలూరు ఆర్డీఓగా పనిచేస్తున్న పెంచలకిషోర్‌ను తిరుపతి డీఆర్‌ఓగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన గతంలో చిత్తూరు జెడ్పీ సీఈఓగా, ఆర్డీఓగా విధులు నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్ కేడర్‌లో చిత్తూరు డీఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. చిత్తూరు డీఆర్‌ఓగా రాజశేఖర్ 2020వ సంవత్సరం నుంచి విధులు నిర్వహిస్తున్నారు. మూడేళ్లకు పైగా ఆయన జిల్లాలో పని చేశారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ఎన్నికల విధుల్లో కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయనను అనంతపురం జిల్లాకు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా నెల్లూరు జిల్లా రామాయపట్నం ల్యాండ్ అక్విజేషన్ డీడీఎల్‌గా పనిచేస్తున్న టి.పద్మావతిని చిత్తూరు డీఆర్‌ఓగా నియమించారు.



పెంచల కిషోర్

బ్రహ్మోత్సవాలకు విచ్చేయండి

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు ఆహ్వాన పత్రిక అందించారు. మంగళవారం ఉదయం వారు విజయవాడలోని మంత్రిని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈ నెల 18వ తేదీ చవితి రోజు నుంచి 21 రోజుల పాటు నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు వేదపండితులు ఉన్నారు.



మంత్రి కొట్టు సత్యనారాయణకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఆలయ చైర్మన్, ఈఓ

అదుపు తప్పి లారీ బోల్తా

పెనుమూరు(కార్వేటినగరం) : నెయ్యిలోడుతో వెళ్తున్న ఓ లారీ అదుపు తప్పి బోల్తాపడిన సంఘటన మండల పరిధిలోని పైపల్లి వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. చిత్తూరు నుంచి పెనుమూరు మీదుగా నెయ్యి లోడుతో వెళ్తున్న లారీకి ఎదురుగా ఓ ప్రైవేటు బస్సు వచ్చింది. దీంతో బస్సుకు దారి ఇచ్చే క్రమంలో అదుపు తప్పి పక్కకు వాలిపోయి బోల్తా పడింది. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ కిందకి దూకడంతో స్వల్ప గాయాలతో బయట పడినట్లు తెలిపారు. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఆ సమయంలో వాహనాలు ఏవీ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అక్కడివారు ఊపిరి పీల్చుకున్నారు.



పైపల్లి వద్ద బోల్తాపడిన లారీ

శ్రీ యల్లమ్మ దేవాలయము
జౌనిపల్లె గ్రామం, వి.కోట మండలం, చిత్తూరు జిల్లా
e-Procurement Tender
NIT No.COE/1550/2022-8 Dt: 18.01.2023
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు: కె.వెంకటరామాచారి, ఆలయ ధర్మకర్త

కుప్పంలో ఆగనున్న షిరిడీ ఎక్స్‌ప్రెస్

కుప్పం: చెన్నై నుంచి కుప్పం మీదుగా షిరిడీ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలుకు బుధవారం నుంచి కుప్పం రైల్వే స్టేషన్‌లో స్టాపింగ్ ఇచ్చారు. సాయంత్రం 4 గంటలకు వచ్చే షిరిడి ఎక్స్‌ప్రెస్ రైలుకు కుప్పంలో ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ పూజలు చేసి స్టాపింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. వారానికి రెండు రోజులపాటు కుప్పం ప్రజలకు ఈ రైలు అందుబాటులో ఉండనుంది.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

ONE SITTING
Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati. 7416478396, 7416478395.

PARAMEDICAL
B.Sc Nursing, BPT & Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

Real Estate

FLATS FOR SALE
రాజ్ హోటల్ తనపల్లి జంక్షన్ కు అతి సమీపంలో 42 లక్షలకే 2 BHK ఫ్లాట్స్ అమ్మకానకు కలవు. చంద్రగిరి బైపాస్ రోడ్డు, గణేష్ నగర్, తిరుపతి,9515123469, 7013564652.

తిరుపతి M.R.పల్లి సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీస్ దాటగానే HP Petrol Bunk & Gas గోడౌన్, Opp.సుబ్బయ్య కాలనీలో నూతన తుడా అప్రూవల్ లగ్జరీ అపార్ట్‌మెంట్‌లో 2 BHK 1136 Sqft తో వెంటనే గృహప్రవేశం చేయు Flats అమ్మబడును. 8008679426, 8790609842.

తిరుపతి అవిలాల ధనలక్ష్మి నగర్ నందు సాయి ఉదయగిరి అపార్ట్‌మెంట్ నందు 3BHK (1998 Sqft) ఫ్లాట్స్ అమ్మబడును. 94938 59332.

తిరుపతి, కపిలతీర్థం దగ్గరలో NGOs కాలనీలో కొత్త అపార్ట్‌మెంట్ నందు Ready to Occupy 2 BHK ఫ్లాట్లు అమ్మకానికి కలదు. నో బ్రోకర్ Pl. +91 6304-610041.

Services

బంగారం కొనబడును
బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5300. సంప్ర: 9700312403, 9398394289.

Wanted

ప్రముఖ Govt.(R) Co. కి మండలాల వారిగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. అ:10th-డిగ్రీ, జీ:22,000 ఆపైన, ట్రైనింగ్ ఇవ్వబడును. 8008830057.

PSS కంపెనీ తిరుపతి నందు పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్స్ జీతం: 12,000, అ: డిగ్రీ, 10th పాస్/ఫెయిల్. 9000924220.

తిరుపతి పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ స్టాఫ్, మార్కెటింగ్ బాయ్స్, Security గార్డ్స్ కావలెను. జీతం + PF + ESI 8 hrs duty 9030555419, 9866615419

మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర:: 8885486421

Wanted Female Telecallers Working in Tirupati. Salary : 10-12k. For Further Details Cont:88973 97488, 91608 93325.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ తిరుపతి బ్రాంచి కొరకు ఫోన్: 98867 78629

నాయుడుపేట మేనకూరు సెజ్‌లో పని చేయుటకు సెకండ్ క్లాస్ బాయిలర్ ఆపరేటర్స్ కావలెను. అనుభవము 3 -5 సం॥లు. వివరాలకు సంప్ర: 91829 38820, 89192 22492.

కన్సల్టెన్సీ కాదు. VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/- ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్: 9391753308.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీ: 18K. ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 9848571888

గమనిక

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/-
అదనపు లైనుకు రూ.:90/-
CONTACT : 9440166091, 9951602970

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

● జిల్లా వ్యాప్తంగా 61 మందికి సత్కారం

చిత్తూరు కలెక్టరేట్ : గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాలోని సర్కారు స్కూళ్లల్లో ఉత్తమ సేవలందించిన టీచర్లకు అవార్డులు అందజేశారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశమందిరంలో మంగళవారం ఘనంగా గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అతిథులుగా పాల్గొన్న ఎంపీ రెడ్డెప్ప, ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు, మేయర్ అముద, జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య చేతుల మీదుగా 61 మంది టీచర్లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో డీఈఓ విజయేంద్ర రావు, సమగ్రశిక్ష ఏపీసీ వెంకటరమణా రెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న హెచ్‌ఎంలు



జి.రాముడు, గంగవరం



కె.తులసమ్మ, కుప్పం



కె.వెంకటరమణారెడ్డి, వి.కోట

అవార్డులు అందుకున్న స్కూల్ అసిస్టెంట్‌లు....



నరేంద్రుడు, చిత్తూరు. లోకనాథనాయుడు, చిత్తూరు భీమారావ్, కార్వేటినగరం శివలింగం, వెదురుకుప్పం శంకర్‌రెడ్డి, పెద్దపంజాణి జి.కృష్ణారెడ్డి, యాదమరి సుబ్రహ్మణ్యంరెడ్డి, పూతలపట్టు ఎ.వెంకటరామయ్య, పెద్దపంజాణి.



రాధిక, పూతలపట్టు



షామీర్‌బాషా, జీడీనెల్లూరు భారతి, బంగారుపాళ్యం జాన్సన్, కుప్పం సుభాషిణి, చిత్తూరు. షబ్బీర్‌బాషా, యాదమరి. శ్రీనివాసులు, కుప్పం అష్రఫ్ సాహెబ్, పులిచెర్ల రమాదేవి, బంగారుపాళ్యం దమయంతి, జీడీనెల్లూరు సంపూర్ణ, నగరి భువనేశ్వరి, గుడుపల్లి



విజయలక్ష్మీ, పుంగనూరు మోహన్, వెదురుకుప్పం సురేష్, వెదురుకుప్పం. నాగరాజు, రామకుప్పం. ధరణి, విజయపురం పద్మజ, నగరి. లక్ష్మీదేవి, రొంపిచెర్ల. సుమిత్ర, చౌడేపల్లి నరసింహన్, నగరి. మురళి, చిత్తూరు చిన్నస్వామి, పెద్దపంజాణి గుర్రప్ప, విజయపురం

అవార్డులు అందుకున్న ఎస్జీటీలు....



అమ్మాజాన్, చిత్తూరు జయలక్ష్మీ, పలమనేరు. వనితకుమారి, నగరి సుబ్రహ్మణ్యం, చిత్తూరు దుర్గ, నగరి లోకేష్, నగరి నాగరాజు, పూతలపట్టు గిరిబాబు, కార్వేటినగరం



విజయలక్ష్మమ్మ, పెనుమూరు



మణిగండన్, విజయపురం బాలసౌధామణి, రామకుప్పం హేమలత, పుంగనూరు వెంకటేషన్, కుప్పం లీలావతి, వెదురుకుప్పం హిమబిందు, యాదమరి గుణశేఖరన్, యాదమరి దయానందుడు, గంగవరం శశికళ, గంగవరం సుజాత, నగరి నాగలింగాంబ దేవి, పెద్దపంజాణి తులసిరామ్ పిళ్లై, పులిచెర్ల



మల్లీశ్వరి, జీడీనెల్లూరు వినాయకుడు, తవణంపల్లి లావణ్య, చిత్తూరు చిరంజీవి, తవణంపల్లి పెద్దబ్బరెడ్డి, తవణంపల్లి

పోలీసులపై దాడి కేసులో రిమాండ్‌కు వెళ్లింది వీరే!

పుంగనూరు: పుంగనూరులో పోలీసులపై ముందస్తు వ్యూహంతో దాడి చేసి, పరారీలో ఉన్న వారు కోర్టులో లొంగిపోయారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటనలో మైలేజీ కోసం పక్కా ప్లాన్‌తో టీడీపీ నాయకులు, కార్యకర్తలు దాడులు చేయడం విదితమే. సూత్రధారి చల్లారామచంద్రారెడ్డి అలియాస్ చల్లాబాబు(రొంపిచెర్ల), పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్‌తోపాటు మరో 66మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలను రిమాండ్‌కు తరలించారు.

రిమాండ్‌కు తరలించింది వీరినే..

పురుషోత్తంనాయుడు (పులిచెర్ల), శ్రీనివాసులరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, బాలిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, తరిగొండ మస్తాన్, సి.సురేంద్రరెడ్డి, కృష్ణమూర్తి, జి.అమరనాథరెడ్డి, ఎస్.సదాశివ, ఎస్.తిరుమలేసు, డిఎస్.ఈశ్వర్‌రెడ్డి, బి.నారాయణ, వి.పాపిరెడ్డి, శివశంకర్(సదుం), పి.నారాయణ, ఎం.నాగార్జున, కె.కదిరప్ప, (కురవపల్లె, సదుం), వి.భాస్కర (కురవపల్లె, సదుం), బి.నవీన్ కుమార్‌రెడ్డి, గురుమూర్తి (కంభంవారిపల్లె సదుం), బి.రమణారెడ్డి (పాపిరెడ్డిగారిపల్లె, సదుం), పి.సయ్యద్‌ఖాన్(కొత్తపల్లె, సదుం), జి.కృష్ణమూర్తి (గంటావారిపల్లె, సదుం), పి.సురేంద్ర(చీకలచేను, సదుం), వై.పరంధామ, టి.నాగభూషణ, సి.భార్గవ (కొర్లకుంటవారిపల్లె, సదుం), జి.సుబ్బరాజు (గడ్డంవారిపల్లె, సదుం), శ్రీనివాసులునాయుడు, ఉమాపతినాయుడు, ఎస్.రాజారెడ్డి, వై.మునిరెడ్డి (సోమల), మునీర్ మహ్మద్‌బాషా (పుంగనూరు), చిన్నమోహన్‌నాయుడు (వనమలదిన్నె,పుంగనూరు), కె.లోకనాథం, పి.అంజాద్‌ఖాన్, సి.ఓబులేస్కర్‌రెడ్డి, ఎల్.ధనుంజయనాయుడు, ఎస్.అక్రమ్, వై.యూసుఫ్, యు.జయంతినాయుడు, సి.శరత్‌రెడ్డి (రొంపిచెర్ల), టి.గోపినాయుడు(పులిచెర్ల), ఎస్.సర్దార్ (కాలూరు, పులిచెర్ల), జి.శ్రీహరి (ఆర్.బెస్తపల్లె, రొంపిచెర్ల), సివి.హేమంత్‌రెడ్డి, శ్రీకాంత్, సివి.రెడ్డి, పోలీస్‌గిరి, చంద్ర, వెంకటేష్, నాగరాజు, జయచంద్రనాయుడు, పి.వెంకట్రమణ, పి.మంజునాథ్(పుంగనూరు), చిన్నస్వామి (మిర్జేపల్లె, పుంగనూరు), జి.మాధవరెడ్డి (చల్లావారిపల్లె, పుంగనూరు), గంగులప్ప (రాంపల్లె, పుంగనూరు), డి.నాగరాజు (సింగిరిగుంట, పుంగనూరు), ఆర్.వెంకటేష్, బి.శేఖర్,(మాగాండ్లపల్లె, పుంగనూరు), ప్రకాష్ (వనమలదిన్నె, పుంగనూరు), బి.చంద్ర, చిన్నరెడ్డెప్ప (ఈడిగిపల్లె, పుంగనూరు), మోహన్‌చౌదరి(వనమలదిన్నె, పుంగనూరు), జీవరత్నంనాయుడు (వనమలదిన్నె, పుంగనూరు).

కర్ణాటక మద్యం సీజ్

చిత్తూరు అర్బన్: కర్ణాటక మద్యం కలిగి ఉన్న ఏకాంబరం (51) అనే వ్యక్తిని చిత్తూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) రూరల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఈబీ పోలీసులు బంగారుపాళ్యం దండువారిపల్లె క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంలో సంచితో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు తనిఖీ చేశారు. ఇందులో కర్ణాటక మద్యం ప్యాకెట్లు, మద్యం బాటిల్ లభించింది. నిందితుడు చంద్రశేఖరపురానికి చెందిన ఏకాంబరంగా గుర్తించి, అతన్ని అరెస్టు చేశారు. మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు రిమాండుకు తరలించారు. దాడుల్లో ఎస్ఐ మోహన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుడి అరెస్టు చూపుతున్న పోలీసులు

లారీని ఢీకొని వ్యక్తి మృతి

దొరవారిసత్రం: జాతీయ రహదారిపై ముందు వెళుతున్న లారీని షడన్ బ్రేక్ వేసి ఆపడంతో వెనుకనే వస్తున్న మోటార్‌సైకిలిస్టు లారీని ఢీకొని మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. నాయుడుపేట పట్టణంలోని లోతువానిగుంట కాలనీకి చెందిన మణి మోటార్‌సైకిల్‌పై సూళ్లూరుపేటకు బయలుదేరాడు. నెలబల్లి సమీపంలోని రెస్ట్ ఏరియా వద్ద ముందు వెళ్లే లారీ షడన్ బ్రేక్ వేసి ఆపడంతో వెనుకనే వెళుతున్న మోటార్‌సైకిలిస్టు మణి వేగంగా వెళ్లి లారీని ఢీకొన్నాడు. దీంతో మణి తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ వజ్రాల ముఠా అరెస్ట్



నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

పలమనేరు : వజ్రాల పేరుతో నకిలీవి అంటగట్టి మోసం చేసే అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు.. బైరెడ్డిపల్లి మండలం చీలంపల్లె గ్రామానికి చెందిన బి.సుబ్రమణ్యం, జంబుగుండ్లపల్లెకు చెందిన సి.సుబ్రమణ్యం మంగళవారం పలమనేరు సమీపంలోని నాగమంగళం వద్ద ఓ టీ కొట్టుకు వచ్చారు. అప్పటికే ఫోన్‌లో బేరం కుదుర్చుకున్న సల్మాన్‌ఖాన్‌ను కలిశారు. వారి వద్దనున్న వజ్రాలను చూపెట్టి వీటి విలువ రూ.కోట్లలో ఉంటుందని నమ్మించారు. బేరసారాలు తర్వాత చేసుకుందాం ఇలాంటివి తమవద్ద చాలా ఉన్నాయని నమ్మబలికారు. ప్రస్తుతానికి బయానాగా రూ.10వేలిస్తే ఆపై బేరం ఉంటుందని చెప్పి అతనికి రెండు వజ్రాలు ఇచ్చారు. పట్టణంలోకి వచ్చిన తర్వాత నగదు చెల్లిస్తానని సల్మాన్‌ఖాన్ చెప్పారు. స్థానికంగా వజ్రాలను చెక్ చేయిస్తే అవి నకిలీవి అని తేలింది. దీంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు రెండు బృందాలుగా విడిపోయి నిందితులకోసం వేట ప్రారంభించారు. నకిలీ వజ్రాలను అమ్మిన ఇద్దరితోపాటు వారి వెనుక ఉన్న ముఠాను స్థానిక ఇండియన్ కాఫీబార్‌లో అరెస్ట్ చేశారు. వారి నుంచి నకిలీ డైమండ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా కర్ణాటకకు చెందిన రైస్‌పుల్లింగ్ ముఠాగా తేలింది. కొన్నేళ్లుగా నకిలీ వజ్రాలతో పలువురిని మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. పలమనేరు ప్రాంతంవలోని కొందరు ఏజెంట్ల ద్వారా ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నట్లు నిందితులు అంగీకరించారు. ఈ మేరకు ఇద్దరు సుబ్రమణ్యాలతోపాటు పలమనేరు టౌన్ మసీదు వీధికి చెందిన రఫీ, ఆదిఆంధ్రావీధికి చెందిన గణేష్, పెద్దపంజాణి మండలం ముదరంపల్లెకు చెందిన వెంకటరమణారెడ్డి, కర్ణాటకలోని దొడ్డగొళ్లహళ్లికి చెందిన శివప్ప, బెంగళూరు ఆడగొడికి చెందిన గోవిందస్వామి, హెచ్ గొల్లహళ్లికి చెందిన సతీష్, బంగారుపేట తాలుకా గెస్తేరిహళ్లికి చెందిన రవితేజను అరెస్ట్ చేశారు. ఈ కేసును కేవలం 12 గంటల్లో చేధించిన సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ సుబ్బారెడ్డి, క్రైమ్‌పార్టీని డీఎస్పీ సుధాకర్‌రెడ్డి అభినందించారు.

మూకుమ్మడి దాడి..ఇద్దరికి గాయాలు

పెళ్లకూరు: మండలంలోని సీఎస్‌పేట వడ్డిపాళెం గ్రామానికి చెందిన యనమల పోలయ్య ఇంటిపై మంగళవారం తెల్లవారు జామున సుమారు 20 మందికి పైగా కలిసి మూకుమ్మడిగా దాడి చేశారు. ఈదాడిలో యనమల హరిబాబు, కోటమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల కథనం మేరకు.. నంద్యాల జిల్లా, పాణ్యం మండలం, బలపనూరు గ్రామానికి చెందిన కృష్ణుడు, చౌడేశ్వరి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వీరిలో చిన్నకుమార్తె సుకన్య ఫేస్‌బుక్ ద్వారా హరిబాబుకు ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరు మేజర్లు కావడంతో రెండు నెలలు కిందట రహస్యంగా ప్రేమ వివాహం చేసుకుని, పోలీసుల సమక్షంలో సర్దుబాటు చేసుకున్నారు. అయితే సుకన్య తల్లిదండ్రులు మూడు కార్లలో సుమారు 20 మందితో కలిసి హరిబాబు ఇంటికి చేరుకుని మూకుమ్మడిగా దాడి చేశారు. గ్రామస్తులంతా తేరుకునే లోపు కార్లతో సహా కొందరు పరారయ్యారు. సుకన్య తల్లిదండ్రులతో పాటు మరో ఇద్దరు మహిళలను పట్టుకున్న స్థానికులు పోలీసులకు అప్పగించారు. దాడి సమయంలో సుకన్య గొట్టిప్రోలు గ్రామంలోని హరిబాబు సోదరి ఇంట్లో ఉండడంతో ఆమెను బలవంతంగా తీసుకెళ్లే ప్రయత్నం చేసి విఫలమైనట్లు స్థానికులు చెబుతున్నారు. దాడిలో గాయపడిన హరిబాబు, కోటమ్మను చికిత్సలు నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కోటమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం గూడూరుకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.



గాయపడిన హరిబాబు



అపస్మారకస్థితిలో కోటమ్మ